ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 218 ఆదివారం 31 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

## పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

- భయాందోళనకు గురైన ప్రయాణీకులు



**ఆంధ్ర ప్రగతి/సికింద్రాబాద్, మార్చి 30:** సికింద్రాబాద్–తిరుపతి పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైంది. బి4 బోగీలోని బ్యాటరీలో క్యాప్ లీక్ కావడంతో పొగలు వ్యాపించాయి. దీంతో ప్రయాణీకులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన రైల్వే సిబ్బంది హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో రైలును నిలిపివేసి సహాయక చర్యలు చేపట్టారు. బి4 బోగీలోని బ్యాటరీలో క్యాప్ లీక్ కావడంతో పొగలు వస్తున్నట్లు గుర్తించిన సిబ్బంది వెంటనే మరమ్మతులు చేపట్టారు. దీంతో దాదాపు 2 గంటల పాటు రైలు నిలిచిపోవాల్సి వచ్చింది. మరమ్మతుల అనంతరం రైలు యథావిధిగా అక్కడి నుంచి వెళ్లిపోయింది. సికింద్రాబాద్ తిరుపతి పద్మావతి ఎక్స్ప్రెస్ రోజూలాగానే స్టేషన్ నుంచి బయలు దేరింది. అందరూ నిద్రలో ఉన్నారు. అయితే బి4 కోచ్ లో పొగలు రావడం మొదలయ్యాయి. రైల్వే సిబ్బంది గుర్తించి కాజీపేట రైల్వేస్టేషన్

వివరాలు 2లో

## ఎన్నికల తర్వాతే డీఎస్సీ, టెట్ ఫలితాలు: ఈసి

- వాలంటీర్ల దగ్గర ఉన్న ఫోన్లను తీసేసుకోండి
- వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయొద్దు




**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 30:** ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాలంటీర్లతో నగదు పంపిణీ చేయించొద్దన్న కేంద్ర ఎన్నికల సంఘం మరో కీలక నిర్ణయం తీసుకుంది.కోడ్ ముగిసే వరకు డీఎస్సీ పరీక్ష టెట్ ఫలితాలు వాయిదా వేయాలని స్పష్టం చేసింది.. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. దీంతో లక్షలాది మంది అభ్యర్థులు ఎదురుచూస్తున్న డీఎస్సీ పరీక్ష ఎలక్షన్ తర్వాత జరిగే అవకాశం ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం సీఈసీ సంచల నిర్ణయం తీసుకుంది. వాలంటీర్ల విధులపై ఆంక్షలు విధించింది. సంక్షేమ పథకాలకు వాలంటీర్లతో డబ్బులు పంపిణీ చేయించొద్దని ఆదేశించింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాలంటీర్లకు ఇచ్చిన ఫోన్లు పరికరాలను స్వాధీనం చేసుకోవాలని సూచించింది. సంక్షేమ పథకాల అమలకు ప్రభుత్వం ప్రత్యమ్నయా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొంది.

## రాష్ట్ర ప్రయోజనాలను జగన్ తాకట్టు పెట్టారు




**ఆంధ్ర ప్రగతి/విజయవాడ, మార్చి 30:** కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ఎంపిక ప్రజాస్వామ్యయుతంగా ఉంటుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ప్రాంతీయ పార్టీల తరహాలో ఎంపిక జరగదని అన్నారు.విజయవాడలోని ఓ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కాంగ్రెస్ నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైకాపా, తెదేపా ప్రధాని మోదీకి బానిసలుగా మారాయని ఆరోపించారు. ప్రత్యేక హోదా, పోలవరం.. ఏ విషయంలోనూ ఏపీకి న్యాయం జరగలేదన్నారు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్టేనన్నారు.ప్రత్యేక హోదా కోసం జగన్ మూకుమ్మడి రాజీనామాలని చెప్పి డ్రామా చేశారని విమర్శించారు. 23 మంది వైకాపా ఎంపీలు ఒక్కరోజు కూడా హోదా గురించి మాట్లాడలేదన్నారు. రాష్ట్రాన్ని, ప్రజల ప్రయోజనాలను జగన్ తాకట్టు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తుందని, ఒక్కో మహిళకు ఏడాదికి రూ.లక్ష ఇచ్చేలా మహాలక్ష్మి పథకం అమలు చేస్తామన్నారు. రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తూ పెట్టుబడిపై 50శాతం అధికంగా మద్దతు ధర ఇచ్చే పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వృద్ధులకు నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తామని ప్రకటించారు.

## ఫ్యానుకు గాలి ఎక్కువ సౌండ్ తక్కువ..!

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్




**ఆంధ్ర ప్రగతి/పిఠాపురం, మార్చి 30:** మార్చి 30వ తారీకు “వారాహి విజయ భేరి” పేరిట పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన రోడ్ షోలో వైసీపీ ( పార్టీపై సీరియస్ వ్యాఖ్యలు చేశారు.ఫ్యాన్ కి గాలి ఎక్కువ సౌండ్ తక్కువని.. సెటైర్ వేశారు. దశాబ్ద కాలంగా నేను ఒంటరి పోరాటం చేస్తున్నా. నన్ను గెలిపించండి.నేను ఎక్కడికి పారిపోను ఇక్కడే ఉంటాను. మీకోసం నిలబడుతున్న నన్ను ఆదరించండి. నేను గెలిస్తే పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. సీఎం జగన్ అసలైన పెత్తందారుడు. చంద్రబాబు సీఎం అయితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. త్వరలో ఇక్కడే ఓ ఇల్లు తీసుకోబోతున్నాను. ప్రత్యేకమైన ఆఫీసు కూడా పెడతాను. 54 మండలాలకు సంబంధించి పార్టీ కార్యవర్గానికి బాధ్యతలు అప్పగిస్తాను. ఎల్లప్పుడూ మీకు అందుబాటులోనే ఉంటాను.అన్ని వర్గాల ప్రజలను నావారిగా భావిస్తాను. పిఠాపురం నా గుండెల్లో పెట్టుకుంటాను. దేశంలోనే పిఠాపురం మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అని పవన్ స్పష్టం చేశారు. యువతకు సంబంధించి..ఐదువేల జీతం కంటే పాతిక సంవత్సరాలు భవిష్యత్తు ఇస్తాం అని హామీ ఇచ్చారు. ఈసారి జగన్ మాయమాటలకి పడిపోయి ఎవరూ ఓటు వేయొద్దు. దశాబ్ద కాలం పాటు రాజకీయాలు చేస్తున్న. ఓడిపోతే

వివరాలు 2లో

# టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

**ఆంధ్ర ప్రగతి/పొద్దుటూరు, మార్చి 30:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు కడప జిల్లాలో పర్యటించారు. ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్ లో రోడ్ షో నిర్వహించారు.జగన్ పాలనలో మీకు నష్టం కలిగితే టిడిపికి ఓటు వేయండని కోరారు. కడప ఎవరి సొత్తు కాదు.. కడప ఇలాఖాలో టిడిపి జండా ఎగురుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వైసిపి మేమంతా సిద్ధం సభ జనానికి, ఈరోజు ప్రొద్దుటూరు ప్రజాగళం మీటింగ్ జనానికి తేడా చూసుకోమన్నారు. రాయలసీమకు గుండె లాంటి కడప నుంచి జగన్‌కు సవాల్ విసిరారు చంద్రబాబు. గత ఐదేళ్ళలో రాయలసీమకు, కడపకు కనీసం పులివెందులకు ఏమన్నా చేశావా అని ప్రశ్నించారు. అలాగే తానుంటే కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభం చేసేవాడినని చెప్పారు. సీమ అంటే తనకు నీళు ళ , అభివృద్ధి , పరిశ్రమలని అదే జగన్ కు సీమ అంటే ఫ్యాక్షన్ రాజకీయాలని విమర్శించారు.పులివెందుల ప్రజలు సైతం జగన్?ను నమ్మం అంటున్నారన్నారు. ప్రజల ట్రెండ్ మారిందని చెప్పారు. టిడిపి సభ్యులందరూ తన కుటుంబ సభ్యులని.. వారిని నేను మర్చిపోతానా అన్నారు. మీ పోరాటాలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానన్నారు. మీ రుణం తీర్చుకునే రోజు వస్తుంది. కచ్చితంగా తీర్చుకుంటానన్నారు. కడపలో స్టీల్ ఫ్యాక్టరీ




వచ్చి ఉంటే జిల్లాలో అనేకమందికి ఉపాధి దొరికేదని చెప్పారు. అనంతపురానికి కియాను తీసుకొచ్చాను అది నా బ్రాండ్ అని పేర్కొన్నారు. శంకుస్థాపన చేసిన దానికి మళ్ళీ శంకుస్థాపన చేయడం జగన్ బ్రాండ్ అంటూ ఎద్దేవ చేశారు. కోనసీమలో కొబ్బరి చెట్టే వస్తుంది కాని సీమలో అరటి , చీని పండుతుందని వివరించారు. పోలవరం పూర్తిచేయడం తన కల అన్నారు చంద్ర బాబు.ఈఐదేళ్ళు నేను అధికారంలో ఉండి ఉంటే బనగాన పల్లికి కృష్ణ నీరు తెచ్చే వాడినన్నారు. రాయలసీమ గురించి మాట్లాడే అర్హత ముఖ్యమంత్రి జగన్?కు లేదన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ఎక్కువైపోయాయన్నారు. వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. తాను అధికారంలోకి వచ్చిన 100రోజులలో గంజాయి అమ్మేవాడిని భూమిపై ఉంచనని తెలిపారు. హైటెక్ సిటీని అవుటర్ రింగ్ రోడ్డుని ఎయిర్ పోర్ట్?ని నిర్మించి దేశంలోనే అగ్రగామి సిటీగా హైదరాబాద్ తయారు చేశానని చెప్పారు. తనది విజన్ అయితే జగన్ ది పాయిజన్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆడబిడ్డ నిధి కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ. 1500 చొప్పున ఇస్తానన్నారు. తల్లికి వందనం పేరుతో రూ. 15000 చొప్పున ఎంతమంది ఉంటే అంతమందికి డబ్బులు ఇస్తానని హామీ ఇచ్చారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తానన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తానంటు న్నారు. ప్రతి ఒక్క రైతుకు ఏడాదికి రూ. 20వేల రూపాయలు.. బిందు సేద్యానికి నిధులు కేటాయిస్తానన్నారు. నిరుద్యోగ భృతి కింద రూ. 3000 ఇస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. వర్క్ ఫ్రం హోం కింద ఉద్యోగాలు తీసుకొస్తానన్నారు. రాష్ట్రాన్ని ప్రపంచానికి అనుసంధానం చేస్తానని తెలిపారు. ఇంటింటికి నీటిని అందించడమే కాకుండా వృద్ధాప్య పెన్షన్ రూ.4000 ఇస్తాను అన్నారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా పివి నరసింహారావుకు భారత రత్న అవార్డు..

- ఆయన కుమారునికి అందజేత

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 30:** ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో దేశ అత్యున్నత పౌర పురస్కారం ‘భారతరత్న’ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ అవార్డులను అందజేశారు.పలు రంగాల్లో దేశానికి సేవలందించిన ఐదుగురికి కేంద్రం భారతరత్న ప్రకటించిన విషయం తెలిసిందే. భారత మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు ఎల్‌కే అద్వానీ, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న అవార్డులు ప్రకటించారు. ఇందులో నలుగురికి మరణానంతరం ఈ అవార్డు అభించగా.. నేడు వారి కుటుంబ సభ్యులకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. పీవీ నరసింహా రావు తరపున ఆయన కుమారుడు ప్రభాకర్‌రావు, చౌదరి చరణ్ సింగ్ తరుఫున ఆయన మనవుడు జయంత్ సింగ్, కర్పూరీ ఠాకూర్ తరపున ఆయన కుమారుడు రామ్‌నాథ్, స్వామినాథన్ తరపున ఆయన కుమార్తె నిత్యా రావు.. రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. రేపు రాష్ట్రపతి, ప్రధాని మోడీ ఎల్‌కే అద్వానీఇంటికి వెళ్లి ‘భారతరత్న’ అవార్డుని ప్రదానం చేయనున్నారు.



# జాతీయస్థాయి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న డాక్టర్ మధుసూదన్ రావు







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 30**: శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు శనివారం నాడు జాతీయస్థాయి లైఫ్ టైం అచీవ్మెంట్ పురస్కారం అందుకున్న రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి ఇ.ఎన్.టి. వైద్యుడు డాక్టర్ చిత్తలూరు మధుసూదన్ రావు కి సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి, కళాశాల సెక్రటరీ వి.విజయ కుమారి,కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి , కళాశాల ఎస్టేట్ మేనేజర్ ఏఎస్.ప్రగతి రెడ్డి మరియు ముఖ్యఅతిథిగా డాక్టర్ సి.మధుసూదన్, డాక్టర్ సింధు, డాక్టర్ వసుంధర, డాక్టర్ మనిదీప్ కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమ పరిచయ వేదికగా కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ..డాక్టర్ మధుసూదన్ వృత్తి రీత్యా వైద్యుడు అయినా మంచి సామాజిక కార్యకర్త అని అంతేకాకుండా ఆయనలో ఒక కళాకారుడు, ఉన్నాడని కళారాధన వేదికగా ఎన్నో సాంఘీక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థంగా గత 34 సంవత్సరాల నుంచి 1000 మందికి పైగా రోగులకు ఉచిత వైద్యం అందించారు, పుట్టుకతో చెవిటి,మూగ ఉన్న పిల్లలకు ఆయన ప్రత్యేక వైద్యం తో వారినీ బాగు చేశారనీ, నంద్యాలలో హిందూ స్మశాన వాటికను ఉద్యానవనంలా చేశారు .ఈయన ఇంకా ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు నిర్వహించారు, వేసవికాలంలో కూడా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఎందరికో ఉచిత వైద్యం అందించారనీ ఇటువంటి వారిని సత్కరించుకోడం మన భాధ్యత అని తెలిపారు.కళాశాల ఎస్టేట్ మేనేజర్ ఏఎస్. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మధుసూదన్ యువతకి ఒక మంచి ఆదర్శం.అని, వీరి గొప్ప వైద్యం ,మంచి చికిత్స వల్ల ఎందరో తమ జీవితాలను సంతోషంగా జీవిస్తున్నారు, వీరు వైద్యం మాత్రమే కాకుండా తమ ప్రతిభ కనబరిచిన ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని, నంద్యాలలో ఎంతో దుర్భరంగా ఉన్న స్మశాన వాటికను వారి సొంత డబ్బులతో బాగుపరిచి ఎందరికో ప్రేరణగా మారారని అలాంటి వారు ప్రతి ఒక్కరికీ ఒక మార్గదర్శం అని తెలిపారు.డాక్టర్ మణిదీప్ గారు మాట్లాడుతూ మన భారతదేశము లో ప్రతి సంవత్సరం జనవరిలో నిర్వహించిన ఈ.ఎన్.టి. కార్యక్రమంలో మన రెండు తెలుగు రాష్ట్రాలలో జాతీయ స్థాయిలో లైఫ్ టైం అచీవ్మెంట్ పురస్కారం అందుకున్న మొట్టమొదటి ఈ.ఎన్.టి. వైద్యుడు నా తండ్రి అయిన డాక్టర్ మధుసూదన్ కావడం నాకు ఎంతో సంతోషకరమైన విషయం , ప్రతి సంవత్సరం పుట్టుకతోనే చెవిటి, మూగ ఉన్న పిల్లలకు మా అమ్మమ్మ, తాతయ్య జ్ఞాపకార్థం ఉచిత వైద్యం అందిస్తారు, మా నాన్నగారికి ఇంతటి గొప్ప పురస్కారం ప్రతిరోజు తను చేసే వైద్య సేవ వల్లే ఇంతటి గొప్ప స్థాయిలో ఉన్నారు ,విజయం అనేది ఎవరికి ఊరికే రాదు ఆయనకి కూడా ఊరికే రాలేదు ఆయన ప్రతి రోజు తన 100 శాతం వరకు ఇవ్వడం వల్ల, డబ్బుకి మాత్రమే ప్రాముఖ్యం ఇవ్వకపోవడం వల్లే ఈ రోజు ఆయన ఇంత గొప్ప స్థాయిలో ఉండగలి అని తెలిపారు.కార్యక్రమ సభా అధ్యక్షుడు ,కళాశాల చైర్మన్ ,ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మధుసూదన్ గారు సేవ కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారు.వాటిలో మధుసూదన్ ప్రతి సంవత్సరం పుట్టుకతోనే చెవిటి,మూగ పిల్లలకు చికిత్స అందించి ఇప్పటి వరకు 110 మంది పిల్లలను కాపాడారు. ఈయన డాక్టరుగా మాత్రమే కాక వ్యక్తిగత అభివృద్ధి శిక్షణ అందిస్తారు,చిన్నతనం నుంచే వీరు నాటకాలు కూడా వేసేవారు,ప్రతి సంవత్సరం ఉచిత శిబిరాలు(క్యాంప్) నిర్వహించి,విదేశాలనుంచి కూడా వైద్యులను పిలిపించి మంచి వైద్యం అందిస్తారు, 20 సంవత్సరాల నుంచి ప్రత్యక్ష ఆపరేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమందికి మేలు చేశారు ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ లో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందడమే కాకుండా నంద్యాల్ జిల్లా చుట్టు పక్కల నుండి విశేష ఆదరణ మరియు అభిమానం చూరగొన్న డాక్టరు గా ఎంతో విశేష అనుభవం పొందారని ఈరోజు మన కళాశాల వీరిని గౌరవించడం మన అదృష్టం అని తెలిపారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సి. మధుసూదన్ మాట్లాడుతూ... కార్పొరేట్ సామాజిక బాధ్యత, వ్యక్తిగత సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉండాలి అన్నారు,1991 నంద్యాలలో మధుమని హాస్పిటల్ ని స్థాపించాము , సమాచార నైపుణ్యాలలో అత్యంత శక్తివంతమైన ఆయుధం మాట, వ్యక్తిత్వం గురించి తెలుపుతూ వాటిలో వస్త్రం, వాచకం, వర్చశు, విద్య, వినయం ముఖ్యం, ప్రతి వ్యక్తి తనని తాను మూడు ప్రశ్నలు వేసుకోవాలి. అని అవి 1)నావల్ల ఈ సమాజానికి ఏమైనా ఉపయోగం ఉందా?,2) నా వల్ల నా కుటుంబానికి ఏమైనా ఉపయోగం ఉందా?,3) నావల్ల నాకు ఏమైనా ఉపయోగం ఉందా?, ఈ మూడు ప్రశ్నలు తన జీవితాంతం ఒక వ్యక్తి తనని తాను ప్రశ్నించుకుంటూనే ఉండాలి అన్నారు. విజయానికి నిజమైన అర్థం" ఈరోజు నువ్వు ఆనందంగా ఉంది రేపు కూడా ఆనందంగా ఉంటానని ఆత్మస్థైర్యంతో ముందు నీ చుట్టూ ఉన్నవాళ్లకి ఉపయోగపడితే అదే విజయం", సానుకూల వైఖరి లో 1)కల,2)రూపకల్పన,3)అంకితం,4)సంకల్పం,5) క్రమశిక్షణ ఉందని అన్నారు,2017 లో మా మామగారు చనిపోయినపుడు స్మశాన వాటిక బాలేకపోవడం వల్ల నేను ,నా మిత్రులు కలిసి అందరితో డబ్బులు సేకరించి 3.5 కోట్ల డబ్బులు సేకరించి స్మశాన వాటికను బాగుచేసం , గత 34 సంవత్సరాల నుంచి జూలై 22 నుంచి 29 వరకు మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచితంగా వైద్యం అందిస్తాం అని తెలిపారు.చివరగా ఈ కార్యక్రమం విచ్చేసినటువంటి ముఖ్య అతిధులు డాక్టర్ మధుసూదన్, డాక్టర్ వసుంధర, డాక్టర్ మణిదీప్, డాక్టర్ సింధుని కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి, కళాశాల సెక్రటరీ విజయ కుమారి, కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి, కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమానికి అదనపు భాధ్యతగా శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల నిధి నుండి నవ సమాజ నిర్మాణ సమితికి 50000 రూపాయలు పూర్వ విద్యార్థుల సంఘం సెక్రెటరీ ఇంతీయాజ్ అహమ్మద్, మధు భాస్కర్, చిలకల బాలరాజు, జాఫర్ హుస్సేన్ చేతుల మీదుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి అందజేశారు.చివరగా ఈ కార్యక్రమం జాతీయ గేయ ఆలపనతో ముగిసింది.

# ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం

**- సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్‌పై ప్రత్యేక నిఘా**
**- ప్రతి పోస్టుకు గ్రూప్ అడ్మిన్లదే పూర్తి బాధ్యత**
**- కుల,మత వర్గాల మధ్య విభేదాలు, విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన,సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేసిన చర్యలు తప్పవు - ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల లక్ష్యం - జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 30:** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచామని, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించిన జిల్లా ఎస్పీ. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ మరియు ట్విట్టర్ గ్రూపుల్లో అడ్మిన్ల యొక్క బాధ్యతలు"..!!వాట్సప్, ఫేస్ బుక్ వంటి గ్రూప్ లో ప్రతి పోస్టుకి బాధ్యత తీసుకోవాలి.గ్రూప్ లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు తప్పకుండా అడ్మిన్ కి తెలిసి ఉండాలి.అభ్యంతకర, తప్పుడు వార్త, వదంతిపై స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలి. ఎ వ రైై నా సభ్యులు అభ్యంత కరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూప్నుంచి తొలగి ంచాలి. ఆ వివాదస్పద పోస్టింగ్ సంబంధించి ఆడ్మిన్ ఏంచర్యలు తీసుకోకుంటే అతడిపై పోలీసులు చర్యలు తీసుకుంటారు. అడ్మిన్ వివాదస్పద పోస్టు చేస్తే ఐటీ చట్టం. ఐపీసీ సెక్షన్ 153(ఎ) కింద శిక్ష విధిస్తారు. 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశముంటుంది. పోస్ట్ మరియు షేర్ చేయకూడని అంశాలు.. కుల,మత వర్గాల మధ్య విభేదాలకు, విద్వేషాలకు దారి తీసే పోస్టులు పెట్టడం.రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం.తప్పుడు, తెలియని సమాచారాన్ని వ్యాప్తి చేయడం.సోషల్ మీడియా ట్రోలింగులు.ఆన్ లైన్ వేధింపులకు పాల్పడడం. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు పెట్టడం. పైన పేర్కొన్న పోస్టులు సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ లో గ్రూప్ అడ్మిన్లు, సభ్యులు పోస్ట్ లేదా షేర్ చేసిన ఎడల సదరు గ్రూప్ అడ్మిన్లు, షేర్ లేదా పోస్ట్ చేసిన వారిని గుర్తించి వెంటనే పోలీసువారి 9154987034 వాట్సప్ నెంబర్ కు తెలియజే యనిచో, పోస్టు పెట్టిన వారితోపాటుగా గ్రూప్ అడ్మిన్లు ఈ క్రింది సెక్షన్ల ప్రకారం శిక్షార్హులు అవుతారు. ఆన్‌లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్ లకు పాల్పడితే ఐటి యాక్ట్ కింద గరిష్టంగా 5 సంవత్స రాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించబడును. ఉద్దేశపూర్వకంగా ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని వేధిస్తే నేరుగా గాని, సోషల్ మీడియా వేదికల ద్వారా గాని అదేపనిగా సంప్రదించడం, వెంట పడడం దూషించడం, అవమానించడం, వేధించడం వంటివి తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించబడును. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రాబోవు ఎన్నికలను దృష్టిలో రాజకీయ నాయకులు, అధికారులు, సామాన్యులను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియా వేధింపులపై, ట్రోలింగ్‌లపై పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని, అసభ్యకర మైన, రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్న వారిని ఐ.పీ అడ్రస్ ద్వారా గుర్తించి కేసు నమోదు చేస్తామని,చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ లలో వస్తున్న అసభ్యకర, అభ్యంతర, విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, ట్రోలింగ్లకు సంబంధించి ఏదైనా సమాచారం మీకు తెలిస్తే వెంటనే 9154987034 వాట్సప్ నెంబర్ కు సమాచా రం అందివ్వాలని, అట్టి వారి యొక్క వివరములు గోపంగా ఉంచబడతాయని నంద్యాల జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## ఫ్యానుకు గాలి ఎక్కువ సౌండ్ తక్కువ..!

(మొదటి పేజీ తరువాయి)

ఎవరైనా ఇంట్లో కూర్చుంటారు.కానీ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఇస్తున్న మద్దతు వల్లే రాజకీయాల్లో ఇంకా నిలబడ్డ.. పార్టీని నడుపుతున్న అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. నియో జకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు తీసుకొచ్చి.. యువతకి ఉపాధి కలిగేలా చేస్తానని పవన్ మాట ఇచ్చారు. కచ్చితంగా వచ్చే ఎన్నికలలో లక్ష మెజారిటీతో జనసేన పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఆటో బోల్తా: 20 మంది కూలీలకు గాయాలు

**ఆంధ్ర ప్రగతి/కర్నూలు,మార్చి 30:** కర్నూలుజిల్లా ఆలూరు మండలం హత్తి బెళగల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 మంది కూలీలు గాయపడ్డారు. మండలంలో హులేబీడు గ్రామానికి చెందిన 20 మంది కూలీలు ఒకే ఆటోలో చిప్పగిరి మండలంలో కూలీ పనులకు బయలు దేరారు. హత్తి బెళగల్ వద్దకు రాగానే ఆటో బోల్తా పడడంతో అందులో ఉన్న కూలీలందరికీ గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

(మొదటి పేజీ తరువాయి)

రాగానే వెంటనే రైలును నిలిపివేశారు. కాజీపేట రైల్వే టెక్నీకల్ సిబ్బంది, అధికారులు చేరుకుని పొగలు రాకుండా వాటిని మరమ్మత్తు చేశారు. ఈ ఘటనతో కాజీపేట రైల్వేస్టేషన్ లో సుమారు గంటన్నర నిలిపివేయడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో కాసేపు ఏమీ అర్థం కాలేదు. అధికారులకు నిలదీయగా రైలులో పొగలు వ్యాపించాయని తెలుపడంతో భయాందోళనకు గురయ్యారు. అయితే భయపడాల్సిన అవసరం లేదని మరమ్మత్తు చేసినట్లు తెలపడంతో ఊపిరిపీల్చుకున్నారు. అయితే రైలులో పొగలు వ్యాపించడానికి గల కారణం బ్యాటరీ క్యాప్ లీక్ అవడంతో ఈఘటన తలెత్తిందని రైల్వే సిబ్బంది తెలిపారు. మరమ్మత్తు అనంతరం కాజీపేట నుంచి బయలు దేరింది.

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాటసాని ఉమామహేశ్వరమ్మ



**ఆంధ్ర ప్రగతి/పాణ్యం, మార్చి 30:** పాణ్యం మండలంలోని గగ్గటూర్ గ్రామంలో రాబోయే ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సరళమ్మ, ఎంపీపీ హుసేన్ బి, సర్పంచ్ సద్దల పద్మవతి, వైసీపీ నాయకులు సద్దల సూర్యనారాయణరెడ్డి, సద్దల చంద్రశేఖర్ రెడ్డి, సద్దల శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంపుల్లయ్యను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 30:**నంద్యాల జిల్లా నంద్యాల మున్సిపాలిటీలోని నందమూరి నగర్ కాలనీలో నివాసముం టున్న రాంపుల్లయ్య ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి ఆయనను పరామర్శించడం జరిగినది. గత కొంతకాలంగా రాంపుల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ.. ఆయన ఆరోగ్యంగా కోలుకున్నారు. ఈసందర్భంగా ఈరోజు ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వచ్చే జరగబోయే సార్వత్రిక ఎన్నికల లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ ని భారీ మెజార్టీతో గెలిపించడానికి మనమందరం కలిసి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా రాంపుల్లయ్య ఆయన కుమారుడు మహేంద్ర సంతోషంతో తులసి రెడ్డిని శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి మండ్ల గుర్రప్ప ,శివ నాగిరెడ్డి, మధురెడ్డి, దావీదు, శివ, మరియు టీ.టి.ఆర్.అసోసియేట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

**- తాగునీటి సమస్యపై 08514-244424కు కాల్ చేయండి - జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 30:** వేసవికాలంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ ను జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు ఆదేశించారు. త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయంలో ఫిర్యాదులు విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య ఏర్పడినా 08514-244424 కు కాల్ చేసిన వెంటనే సంబంధిత అధికారులతో తనిఖీలు చేయించి త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.గ్రామీణ నీటి సరఫరా విభాగపు అధికారులు త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలు, బోర్ల మరమ్మత్తులు వుంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఇబ్బందులు ఎదురు కాకుండా తాగునీ టిని ప్రజలకు సరఫరా చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సిపిడబ్ల్యూఎస్ స్కీములన్నీ సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభం

**- ఆయుష్ యోగ నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 30:** నంద్యాల పట్టణం శ్రీనివాస్ నగర్ మున్సిపల్ పార్క్ నందు గల ఆయుష్ యోగ కేంద్రం నందు ఏప్రిల్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు అనగా సోమవారం ఉదయం 5.20 నుండి 6.30 వరకు యోగ శిక్షణ తరగతులు నిర్వహించబడునని నిర్వహకులు ఖండే ఆనంద్ గురూజీ తెలిపారు. ఈ శిక్షణ కాలంలో ఆసనములు, ప్రాణాయామం, ఎక్సర్ సైజులు, క్రియలు, ధ్యానం నేర్పబడునని తెలుపుతూ, నడుము నొప్పి, ఉబకాయం, బీపీ, షుగర్, థైరాయిడ్, పిసిఓడి, గ్యాస్ ట్రబుల్, అల్సర్, ఎసిడిటి, మలబద్దకం ఇలా అనేక రకాల సమస్యలతో బాధపడుతున్న వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వైద్య పరీక్షలు చేపించి, వారి సమస్యలు తొలగించుటకు గ్రూపులవారీగా చేసి వారికీ తగ్గ ఆసనాలు క్రియలు, ప్రాణాయామం నేర్పబడునని, శిక్షణ అనంతరం మరల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగును. క్రింద కూర్చోలేని వారికీ బల్లలు ఏర్పాటు చేయడమైనదన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా యోగా అనంతరం ప్రతిరోజూ ఉదయం కూరగాయల రసం మరియు 20రకాలతో కూడిన పండ్లు, కూరగాయలు, మొలకత్తిన గింజలు, డ్రై ఫ్రూట్స్ తో అమృత ఆహారం, సాయంత్రం 7.30 కి 10రకాల సీజనల్ ఫ్రూట్స్ ఇవ్వబడునని తెలిపారు. కావున స్త్రీ పురుషులు అందరు కుటుంబ సమేతంగా హాజరు కాగలరని తెలిపారు. మరిన్ని వివరములకు, పేరు నమోదు చేసుకొనుటకు 9989983673 ఖండే ఆనంద్ గురూజీ కు తెలుపగలరన్నారు.

# ఈవియంల స్ట్రాంగ్ రూమ్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

**- విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేసిన జిల్లా ఎన్నికల అధికారి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 30:** భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ ను తనిఖీ చేసి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం టేక్కె మార్కెట్ యార్డు గోడౌన్లో భద్రపరచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ వద్ద 24/7 నిరంతర పటిష్ట నిఘా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆరు నియోజక వర్గాలకు చెందిన పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఈ వి ఎమ్ అనుబంధ యూనిట్స్ విషయంలో తీసుకున్న భద్రతా పరమైన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తదుపరి అక్కడ ఉన్న ఈ వి ఎమ్ గోడౌన్ సందర్శన రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేస్తూ నిఘా నిరంతరాయంగా ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.వైయస్సార్ సిపి పార్టీ తరఫున అనిల్ అమృతరాజు, సిపిఎం ప్రతినిధి పూల నరసింహులు, సిపిఐ తరఫున రంగనాయుడు, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ బాషా, తెలుగుదేశం పార్టీ తరఫున శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ఘనంగా నిర్వహించండి

**- జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రదేశ్/నంద్యాల, మార్చి 30:** ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీమల్లికార్జునస్వామివారు, అష్టాదశశక్తి పీఠాలలో ఒకరైన శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారు కలిసి వెలిసిన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో ఉగాది మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు శ్రీశైల దేవస్థానం ఈవోను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో వచ్చేనెల 6 నుండి 10వ తేదీ వరకు జరిగే ఉగాది మహోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు కలెక్టర్‌తో సంప్రదించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఇలా యంత్రాంగం నుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యం,పార్కింగ్ ప్రదేశాలు, భక్తుల దర్శన క్యూలైన్లు, లడ్డు ప్రసాద కౌంటర్లు తదితరాలపై దృష్టి సారించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులతో ఏప్రిల్ ఒకటవ తేదీన భౌతిక సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు ఆదేశాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.

# సీఎం జగన్ పైకి చెప్పు.. ఊహించని సంఘటనతో షాక్..!

**ఆంధ్ర ప్రగతి/అనంతపురం, మార్చి 30:** అనంతపురం జిల్లాలోని గుత్తి పట్టణంలో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఊహించని సంఘటన చోటు చేసుకుంది.ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సీఎం జగన్ తన వాహనంపై నిల్చొని ప్రజలకు అభివాదం చేస్తున్న సమయంలో.. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చెప్పు విసిరారు. అయితే.. అది జగన్‌కి తగల్లేదు కానీ, ఆయనకు దగ్గర నుంచి వెళ్లింది. భద్రతా వైఫల్యం వల్లే ఈ ఘటన జరిగిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'వైనాట్ 175' అంటూ ప్రచారం చేస్తున్న జగన్‌పై ఎంత వ్యతిరేకత ఉందో, ఈ ఘటనతో స్పష్టమవుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు.. ఏపీ అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల ప్రచారాల్లో వలంటీర్ల సహాయంతో లబ్ది పొందాలనుకొని కుయుక్తులు పన్నిన అధికార వైసీపీకి ఎలక్షన్ సంఘం ఊహించని షాక్ ఇచ్చింది. సంక్షేమ పథకాలకు చెందిన నగదు పంపిణీ నుంచి వలంటీర్లను నిషేధిస్తున్నట్టు పేర్కొంది. వలంటీర్లకు ఇచ్చిన మొబైల్ ఫోన్లు, టాబ్‌లు జిల్లా ఎన్నికల అధికారి వద్ద డిపాజిట్ చేయాలని సూచించింది.



ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంతవరకూ.. ఆ యంత్రాలన్నీ డిపాజిట్‌లో ఉండాలని ఆదేశించింది. 'సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ' దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్ట్ ఇచ్చిన ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది.

# కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుంది



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,మార్చి 30:** నంద్యాల పట్టణంలోని బైర్మల్ వీధిలోని రాహుల్ ఎడ్యుకేషనల్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయం లో ఆయన మాట్లాడుతు కేంద్రం లో కాంగ్రెస్ కూటమి రెండువందల ఏనాబై ఐదు లోక్ సభ స్థానాలు సాధిస్తుందని ధీమా వక్తం చేస్తూ రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధాని గా చూడాల్లన్నదే దేశ ప్రజల కోరికని భావి తరాలకు ఆయనే ఆదర్శంగా నిలుస్తారని కేరళ రాష్ట్రం లోని వాయినాడు ప్రాంతం నుంచి అత్యంత భారీ మెజారిటీ తో గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తూ రాహుల్ సొసైటీ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ రాహుల్ గాంధి గారినే ప్రధాని గా చూడాలన్నదే వారి లక్ష్మమని పేర్కొన్నారు.

# వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండండి

**- జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 30:** వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్న కారణంగా వడదెబ్బకు గురికాకుండా అప్రమంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎండ తీవ్రత వడగాల్పులకు గురికాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు.అత్యవసర సమయాల్లో తప్ప బయటకి వెళ్ళకూడదన్నారు. ఒకవేళ బయటకు వెళ్ళవలసి వస్తే నెత్తికి టోపీ లేదా రుమాలు కట్టుకొని తెలుగు కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. దాహం వేయకపోయినా తరచుగాగా నీటిని లేదా మజ్జిగను సేవించాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో, దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అవసరమైన చికిత్స చేయించాలన్నారు. తీవ్రమైన ఎండలో బయటకు వచ్చినప్పుడు తల తిరుగుట, వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యుని సంప్రదించాలన్నారు. చల్లదనం కోసం ఇంటి పైకప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ ద్వారా ఇంటి వాతావరణాన్ని చల్లగా ఉంచుకోవాలన్నారు.

# ఎవి సూపర్వైజర్‌కు పదవీ విరమణ శుభాకాంక్షలు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 30:** సమాచార, పౌర సంబంధాల శాఖలో వివిధ హెూదాల్లో మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి నంద్యాల డిఐపిఆర్ఓ కార్యాలయంలో పదవీ విరమణ చేస్తున్న ఎ. వి. సూపర్వైజర్ బి. శ్రీనివాసులుకు కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం కలెక్టరేట్ లోని సమాచారం పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించి కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. 1991 సంవత్సరంలో పబ్లిసిటీ అసిస్టెంట్ గా విధుల్లో చేరి వివిధ హెూదాల్లో పనిచేసి ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకుని అందరి మన్ననలు పొందారని డిపిఆర్ఓ మల్లికార్జునయ్య తెలిపారు. పనిచేసిన ప్రతి ప్రదేశంలో వివాదరహితుడిగా ఉండడమే కాకుండా అందరి అభిమానాలను చూరగొన్నాడు. అనంతరం కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వరప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రామ్ చరణ్, టైపిస్టులు సందీప్ కుమార్, పుల్లయ్య, డ్రైవర్ త్రినాథ్, ఇతర కార్యాలయపు సిబ్బంది ఏవీ సూపర్వైజర్ ను ఆత్మీయతతో శాలువా కప్పి సన్మానించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నంద్యాల టిడిపి అభ్యర్థి ఫరూక్ బీజేపీ కండువాలు ఎందుకు వేసుకోవడంలేదో చెప్పాలి: శిల్పా రవి రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 30:** 40 సంవత్సరాల రాజకీయ అనుభం... 14 సంవత్సరాలు వివిధ మంత్రిత్వ శాఖల్లో పదవులను చేపట్టిన సీనియర్ నాయకుడని చెప్పుకుంటున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ తాను స్ట్రైట్ ఫార్వర్డ్ రాజకీయాలు చేస్తానంటు స్టేట్మెంట్లు ఇస్తున్నారని, ఎన్నికల్లో బీజేపీలో పొత్తులు పెట్టుకున్న వీరు ఎందుకు బీజేపీ కండువాలు వేసుకొని రాజకీయం చేయడంలేదో ప్రజలకు సూటిగా సమాధానం చెప్పాలని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి రెడ్డి ప్రశ్నించారు. ఈనెల 28వ తేది నంద్యాలలో జరిగిన వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆధ్వర్యంలో మేఘంతా సిద్ధం భారీ బహిరంగ సభ సక్సస్ కాపడంలో జీర్ణించుకోలేని ఫరూక్ తాజాగా మీడియా సమావేశంలో శిల్పా కుటుంబంపై, సీఎం జగన్ మోహన్ రెడ్డిపై అసత్యపు వాఖ్యలు చేయడంపై శనివారం మీడియా సమావేశం నిర్వహించి శిల్పా రవిరెడ్డి తన ధైన శైలిలో స్పందించారు.నంద్యాలలో జరిగిన సభలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు తాను అధికారంలో ఉన్న కాలంలో చేసిన అభివృద్ధి గురించి చెప్పాడని, జగన్ మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారన్నారు. ఫరూక్ నంద్యాలలో తన విలువైన స్థలాలను ప్రజల సౌకర్యంకోసం ఉచితంగా ఇచ్చానని చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. రాజ్ థియేటర్ ప్రాంతంలో రోడ్డు వెడల్పులో భాగంగా నష్టపోయిన స్థలానికి ప్రభుత్వం టీడీఆర్ ద్వారా నష్టపరిహారం చెల్లించవలసి ఉంటే వీరికి నేరుగా కోటి42లక్షల2వేల990 రూపాయలను తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. ఉచితంగా ఇవ్వలేదన్నది ప్రజలు గ్రహించాలన్నారు. వీరితోపాటుగా నష్టపోయిన వారికి తాము ప్రభుత్వం ద్వారా 25కోట్ల నష్ట పరిహారాన్ని ఇప్పించేందుకు కృషిచేశామని తెలిపారు. అలాగే పద్మావతి నగర్లో ఇచ్చిన స్థలానికి టీడీఆర్ రూపంలో నష్ట పరిహారం అందుకున్నారని చెప్పారు. నంద్యాలలో అభివృద్ధి జరుగలేదని అసత్యపు ప్రచారాలు చేస్తున్న వీరికి నంద్యాల జిల్లాగా ఏర్పాటు కావడం, మెడికల్ కళాశాల, అర్బన్ హెల్త్ సెంటర్లు, నేషనల్ హైవే, అమృత్పథకం, పారలు, వైఎస్సార్ క్లినిక్ లను, ఆర్బీకేలు, రోడ్లు, డ్రైన్లు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు సాక్షాలుగా ఉన్నాయన్నది ప్రజలకు తెలుసన్నారు. అభివృద్ధి చేయలేదని చెప్పడం సమంజసంగా లేదన్నారు. నంద్యాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ ను నిర్మాణం



చేపట్టినది దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ సీఎంగా ఉన్న సందర్భంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఉన్న హయాంలో 12.5లతో 2005లో ప్రారంభించడం జరిగిందని ఇందుకు శిలాఫలకాలు సాక్షాలుగా ఉన్నాయని, వాటినికూడా కాదని ఫరూక్ తాను చేశానని అసత్యం పలకడం విడ్డూరంగా ఉందన్నారు. ఫిల్టర్ బెడ్లు ఏర్పాట చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగలకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని తమపై ఆరోపణలు చేస్తున్న ఫరూక్ వారి హయాంలోనే నంద్యాల షుగర్ ప్యాక్టరీ, నూలు మిల్లు మూత పడిందని అనేక మంది ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. షుగర్ ప్యాక్టరీని 5కోట్లకు నాడు ఫరూక్ ఉన్న కాలంలో అమ్మడం జరిగిందన్నారు. వర్షాభావ పరిస్థితులపై సీఎం మాట్లాడలేదని చెప్పారని, చంద్రబాబు అధికారంలో ఉన్న కాలంలో వర్షాలు పడలేదని, తాము అధికారంలో ఉన్న కాలంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని రైతులకు రెండు కార్లు పంటలు సాగుకు నీరందించామని చెప్పారు. సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో గ్రామంలోని కొందరిని స్థానిక దేవాలయంలో సమావేశం ఏర్పాటు చేసిన ఫరూక్ వారికి ఇష్టం లేకున్నా టీడీపీ పార్టీ కండువాలను కప్పి భలవంతంగా పార్టిలోకి చేర్చుకున్నారని, అంతే కాని తాము టీడీపీ కండువాలను మార్చలేదని స్పష్టం చేశారు. అభిమానంతో పార్టీలోకి రావాలని భలవంతాగా ఇబ్బందులు చేయరాదని హితవు పలికారు. తాము రైతు నగర్లో పొలాలు కొన్నామని అయితే నేషన్ హైవేకు పోయాయని 7 ఎకరాల స్థలానికి కేవలం 20లక్షలు మాత్రమే వచ్చిందని, తమకూ నంద్యాల పట్టణంలో స్థలాలు ఉంటే ఫరూక్ మాదిరి ఇచ్చేవారమన్నారు. రైతు కుటుంబం నుండి వచ్చామని కష్టపడి రాజకీయాల్లో ఉన్నామని ప్రజలతో ఓడినా, గెలిచిన వారికి సేవలను అందిస్తున్నామన్నారు. కరోనా కాలంలో ఫరూక్ ఎక్కడికి పోయారో చెప్పాలని, నాడు మేమంతా ప్రజల మధ్య ఉన్నామని, తమతో తమ కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, మానవతావాధులు ఉన్నారని అండగా నిలిచామన్నారు. నంద్యాలలో జిల్లా మెడికల్ కళాశాల రావడానికి ఫరూక్ కు ఎక్కడ సంబంధం ఉందో చెప్పాలని, 2003లోనే ఫరూక్ ప్రతిపాధనలు చేసినట్లు అభూత కల్పనలు చేయడం గమనించాలన్నారు. మెడికల్ కళాశాల రాకుండా కోర్టులకు వెళ్లింది ఎవరో ఫరూక్ చెప్పాలన్నారు. మార్కెట్ యార్డుకు చెందిన కాంప్లెక్స్ లు నిరుపయోగంగా ఉంటే వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అగ్రిమెంట్ మేరకు బాడుగలను చెల్లిస్తున్నామని తెలిపారు. 1989 మధ్య కాలంలో నిర్మించిన మార్కెట్ యార్డు కాంప్లెక్ లు నిరుపయోగంగా ఉంటే పట్టించుకోని ఫరూక్ వాటిని సద్వినియోగంలోకి తీసుకువచ్చి శిల్పా సహకార్ ద్వారా పేద ప్రజలకు 10శాతం ధరలను తగ్గించి అందిస్తున్నామన్నారు. మీరు కూడా తమ లాగా నంద్యాలలో సొంత స్థలాలు కలిగిన ఫరూక్ ప్రజలు సేవలను అందించవచ్చు అన్నారు. పాండురంగా పురంలో రైతుల సమ్మతి మీదనే తన చిన్నాన్న శిల్పా చక్రపాణిరెడ్డికి పొలాలను వెంచర్ కు అమ్మారని, వారికి డబ్బులను ఇచ్చామన్నారు. పాండురంగా పురంలో తమ పార్టీకి చెందిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తం రెడ్డి, వారి సోదరునికి చెందిన పొలాలను కూడా వెంచర్కు తీసుకోవడం జరిగిందన్నారు. ఎవ్వరి నీ భలవంత పెట్టలేదని మార్కెట్ విలువకంటే రెండు రెట్లు అధికం గా కొన్నారన్నారు. శిల్పా కుటుంబానికి డబ్బు అహంకారం ఉంద ని, గొర్రెలను కొన్నట్లు కొంటామని చెప్పడం సరికాదని, ఎన్న డూ ఎక్కడా తాము ఈ విషయాన్ని ప్రస్తావించలేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో గెలిచినా ఓడినా నంద్యాల ప్రజలకు సేవల ను కొన సాగిస్తున్నామని చెప్పారు. తప్పుడు ప్రచారాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. ప్రజల్లో టీడీపీ విశ్వసనీయత కోల్పో యిందని, అందుకే కూటమిగా ఎన్నికల్లో జగనన్నను ఢీ కొంటున్నా రని, జగనన్న ఒంటరిగా వస్తున్నా భలవంతుడని, పారదర్శక పరిపాలన ఎలా ఉందో ప్రజలకు తెలుసని అన్నారు. ఎన్నికల్లో నూటికి నూరు శాతం రాష్ట్రంలో, నంద్యాలలో వైఎస్సార్సీపీ జెండా ఎగుర వేయడం ఖాయం అన్నారు. భారీ మెజారీటీ తథ్యం అని తెలిపారు.

# నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్‌కు మద్దతు తెలిపిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,మార్చి 30:**ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఒక్కరోజు కూడా ఎస్సీ వర్గీకరణ విషయం మాట్లాడకుండా మరియు 30 దళిత పథకాలను రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరియు ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధానమంత్రి మాదిగల లక్షల మంది మాదిగల మధ్యలో మాటిచ్చిన నేపథ్యంలో ఆ కూటమిలో భాగమైన తెలుగుదేశం జనసేన అభ్యర్థులను గెలుపొందడానికి సంపూర్ణ మద్దతు మాన్యశ్రీ మందకృష్ణ మాది తెలపడం జరిగింది. ఈ నేపథ్యంలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్‌కి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ .. వైయస్సార్ పార్టీ జగన్మోహన్ రెడ్డి మాదిగలపై అక్కసు వెళ్ళగకుతున్నాడు. ఇప్పటివరకు ఆయన మాదిగలకు ఏం చేయకుండా, ఇప్పుడు మాదిగలు వ్యతిరేకత బహిరంగంగా ప్రదర్శిస్తే ఓడిపోతాడనే భయంతో గుంటూరు కేంద్రంగా ఈరోజు అనగా పదో తారీకు నాడు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల మీటింగ్ కు కృష్ణమాది పిలుపునిస్తే ఆ పిలుపును తన మార్బలంతో పోలీసుల సహకారంతో పర్మిషన్ నిరాకరించడం జరిగింది. ఇది ఆయన మాదిగల అణచివేతకు తన రెడ్డి అగ్రకుల ఆధిపత్యానికి అహంకారానికి నిదర్శనమని ఇలాంటి ఆటంకాలను అణచివేతలను మాదిగ దండోరా 30 సంవత్సరాలుగా అనుభవిస్తుందని ఒకానొక సందర్భంలో మీ తండ్రిగారైన వైయస్ రాజశేఖర్ రెడ్డి సోనియా గాంధీతో హైదరాబాదులో మీటింగ్





పెడితే ఆ మీటింగ్ జరగకుండా చేసిన ఉద్యమ చరిత్రను మాదిగ దండోరా కుందని గుర్తు చేశారు. అనంతరం నంద్యాల ఎన్డీఏ అభ్యర్థి మరియు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌరవ ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించి నియోజక వర్గంలో ఆయన గెలుపు కోసం మాదిగ పల్లెలతో పాటుగా దళిత పల్లెల్లో మరియు సమాజంలో నిర్విరానంగా తిరిగి ఓట్లు వేయిస్తామని ఎమ్మార్పీఎస్ ఆయనకు మాటివ్వడం జరిగింది. ముఖ్యంగా దీనికి సంబంధించిన జిల్లా సమావేశం అనంతరం ఫరూక్ ని మర్యాదపూర్వకంగా 1వ వార్డు కౌన్సిలర్ నాగార్జున మరియు టిడిపి ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు వంకిరి రామచంద్రుడు మరియు ఆ రంగుల బాల మద్దిలేటి సమక్షంలో ఎమ్మార్పీఎస్ బృందం కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బాయకాటి బెనర్జీ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేసు మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షులు శివ నారాయణ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర్ శెట్టి గారు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి ద్వారా కొండ నరసింహులు మాదిగ, జిల్లా నాయకులు మారి మాదిగ, మరియు మా జన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కేపీ ఓబులేసు మాదిగ, రామాంజనేయులు మాదిగ, దస్తగిరి మాదిగ, పూల వెంకట సుబ్బన్న మాదిగ, బాలయ్య మాదిగ, మా జన సోషలిస్టు పార్టీ నంద్యాల మండలాధ్యక్షులు పూల శివలింగం మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా నాయకులు బొచ్చు విష్ణు మాదిగ శీను మాదిగ ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల నియోజకవర్గంలో వైసీపీని కూకటి వేళ్లతో పెకలించాలి

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్,మార్చి 30:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి నంద్యాల కొత్తపల్లె గ్రామంలోని మజార గ్రామం సుగాలి మెట్టలో నంద్యాల ఎంపీ అభ్యర్థి శబరి కోసం, నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎండి ఫరూక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు.నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి ,నంద్యాల అసెంబ్లీ అభ్యర్థిఎన్. ఎం.డి ఫరూక్ గెలుపే ప్రధాన లక్ష్యంగా తాతిరెడ్డి తులసి రెడ్డి ఆయన తమ్ముడు నాగేశ్వర్ రెడ్డి ఆయన అనుచరులు సన్నిహితులు సుగాలి మిట్ట తాండలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఇంటికి వెళ్లి ఆప్యాయతగా పలకరించి మనమందరం తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.నంద్యాల జిల్లా, నంద్యాల మున్సిపాలిటీలోని కొత్తపల్లె మజార గ్రామం సుగాలి మెట్ట గ్రామంలో తాతిరెడ్డి



బ్రదర్స్ ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి వారితో మాట్లాడుతూ.. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి గారిని,నంద్యాల ఎమ్మె ల్యే అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ ను భారీ మెజార్టీతో గెలిపించడానికి మనమందరం కలిసి కృషి చేయాలన్నారు. మనమందరం మమేకమై నంద్యాల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ పునాదులను కూకటి వేళ్ళతో కూల్చివేయాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అనుచరులు, సన్నిహితులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరియు టీ.టి.ఆర్.అసోసియేట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎన్ఎండి ఫరూక్





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 30:** నంద్యాల టౌన్ 19 వ వార్డు పోన్నాపురం కాలనీలో టిడిపి నాయకులు షేక్ మున్న ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఒక్కపొద్దు ఉన్న ముస్లింల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆ అల్లా దీవెనలు అందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. పోన్నాపురం కాలనీ టిడిపి నాయకులు వడ్డే జనార్ధన్, కే జగదీష్ , నాగమద్దిలేటి , భాస్కర్ , బండల ఉసేని, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శిల్పా రవి





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,మార్చి 30:** పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ మసీదు నందు ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఎల్ఏ శిల్పా రవి రెడ్డినంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో ఉన్న మసీదులో ముస్లిం సోదరులతో, పెద్దలతో కలిసి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అల్లా అందరికి మంచి చేయాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మసీద్ పెద్దలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ వైసీపీ నాయకులు,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అడ్వకేట్ జే. వెంకటరాముడుకీ సన్మానం

**ఆంధ్ర ప్రగతి/నందికొట్కూరు, మార్చి 30:** నందికొట్కూరు బారు అసోసియేషన్ ప్రెసిడెంట్ గా 29ఓట్ల మెజారిటీ తో నూతనంగా ఎన్నికైన సీనియర్ అడ్వకేట్ జే వెంకట్రాముడికి ఆయన కార్యాలయంలో సన్మానం చేసి అభినందనలు తెలిపిన మండ్లెం మాజీ సర్పంచ్ ఎట్క వి రమణ, సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్.స్వాములు, దళిత సంఘం నాయకుల జి.ప్రతాప్ , హుసేన్ తదితరులు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో అన్ని రకాల న్యాయ పరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి 23 సంవత్సరాలుగా సేవలందిస్తూన్న జే.వెంకటరాముడికి నూతన బార్ అసోసియషన్ ప్రెసిడెంట్గా అవకాశం కల్పించడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉండి లాయర్ల సమస్యల పట్ల గలం వినిపించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు అన్నారు.

